ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 30.0
కనిష్ఠం : 20.0

కత్తి కట్టి కోఢీ

అధికారులు, పోలీసులు ఎన్ని హెచ్చరికలు చేసినా కత్తి కట్టి కోడి బరిలో దిగింది. జిల్లాలో పలు చోట్ల ఆదివారం ఉదయం నుంచి కోడిపందేలు యథేచ్ఛగా సాగాయి. పందేలు జరగనివ్వం, కోడికి కత్తిని కట్టనివ్వం అంటూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన అధికారులు అదృశ్యమయ్యారు. పండుగ రోజు అధికారులు పత్తా లేకపోవడంతో అధికార పార్టీ నాయకులు రంగంలో దిగి మూడు రోజులు 'అంతా మేమే. ధైర్యంగా పందెం కాయండి' అంటూ భరోసా ఇవ్వడం గమనార్హం. పండుగ ముసుగులో బరులన్నీ కోడి రక్తంతో తడిచి ముద్దయ్యాయి. గుండాట, పేకాట నిరాటంకంగా సాగింది. మద్యం ఏరులై పారింది.



యథేచ్ఛగా కోడి పందేలు, గుండాట, పేకాట

పందేల బరుల వద్దే బెల్ట్ షాపులు

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్

జంగారెడ్డిగూడెం మండలం, ఏజెన్సీ ప్రాంతంలో యథేచ్ఛగా కత్తులు కట్టి కోడిపందేలు నిర్వహించారు. పలుచోట్ల పందెం బరులను వైసీపీ జెండా రంగులతో నింపి స్వామిభక్తిని చాటుకున్నారు. డేఅండ్‌నైట్ పందేలకు ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేశారు. పేకాట, గుండాట జోరుగా సాగింది. ఏలూరు రూరల్ మండలంలో భారీ ఎత్తున బరులు ఏర్పాటుచేశారు. చింతలపూడి మండలం రాఘవాపురం, చింతంపల్లి గ్రామాల్లో పందేలకు తెలంగాణ ప్రాంతం నుంచి కార్లు, బైక్‌లపై తరలివచ్చారు. కుక్కునూరు మండలం కూడా సమీప తెలంగాణ నుంచి యువకులు వచ్చారు. పెదవేగి మండలంలో తొలిరోజే లక్షల్లో సొమ్ము చేతులు మారింది. కొండలరావుపాలెంలో దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కోడిపందేలను తిలకించారు. భీమడోలు మండలం గుండుగొలనులో కోడిపందేలు, కోసు పేకాట, గుండాటకు ప్రత్యేక షామియానా ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో కూడా పందేలు జరిగేందుకు విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు. అధికార పార్టీ ఒక బరి, గ్రామస్తుల ఆధ్వర్యంలో మరో బరి ఏర్పాటు చేశారు. తొలి రోజు లక్షలాది రూపాయలు చేతులు మారాయి. కొయ్యలగూడెం మండలం రామనుజపురం బరి వద్దకు తెలంగాణ, కర్నాటక, తమిళనాడు నుంచి కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి కోడిపందేలు వీక్షిస్తున్నారు.


పెదవేగి మండలం న్యాయంపల్లిలో కోడి పందేలు


గుండుగొలనులో కోడి పందేలు


ముసునూరు మండలం కాట్రేనిపాడులో కోడి పందేలు



గుండుగొలను జూదంలో డబ్బులు కాస్తున్న దృశ్యం

గుర్వాయిగూడెంలో కోడిపందేలు ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ



నూజివీడులో ప్రత్యేక బహుమతిగా ఏర్పాటు చేసిన బుల్లెట్

గుండుగొలనులో కత్తి కడుతున్న దృశ్యం


శ్రీనివాసపురంలో కోడి పందేలు

భోగి సందడి

వెలుగులీనిన తెలుగులోగిళ్లు

ఏలూరు కల్చరల్/ఏలూరు క్రైం : జిల్లా వ్యాప్తంగా భోగి సంబరాలు అంబరాన్నంటాయి. సంక్రాంతి పండుగ శోభతో తెలుగులోగిళ్ళు కళకళలాడాయి. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల సంకీర్తనలు, జంగమదేవరల ఆశీర్వచనాలు, కళారూపాలతో వైభవంగా వేడుకలు జరిగాయి. వేకువజామున భోగిమంటలు వేసి బంధుమిత్రులతో కలిసి జనం సందడి చేశారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి సంప్రదాయంగా వేడుకలు జరుపుకున్నారు. ఏలూరు జూట్‌మిల్లు వద్ద ధర్మభేరి ప్రాంగణంలో వ్యాపారవేత్త నారాశేషు ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు సందర్భంగా ఆదివారం భోగి మంటలు వేశారు. నగరవాసులు పెద్దఎత్తున తరలివచ్చారు.

షాపింగ్ మాల్స్ కిటకిట

సంక్రాంతి పండుగ సందర్భంగా ఏలూరు నగరం, జంగారెడ్డిగూడెంకు ఇతర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు వచ్చే వారు, పలు రకాల అవసరాల నిమిత్తం వచ్చిన వారితో సందడి నెలకొంది. షాపింగ్ మాల్స్ కిటకిటలాడాయి. నగరంలోని రోడ్లపై తాత్కాలిక షాపులు పెట్టి వస్త్రాలను తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. షాపింగ్‌మాల్స్‌లో ఆఫర్లు అంటూ మైక్‌లు పెట్టి ఊదరగొట్టేస్తున్నారు. బ్రాండెడ్ ఐటమ్ ఒకటి కొంటే మరొకటి ఉచితం అంటూ చెప్తూ ఖాతాదారులను ఆకర్షిస్తున్నారు. చెప్పుల షాపులు, సెల్‌ఫోన్ షాపులు ఆఫర్లు అంటూ ఆకర్షణీయమైన ప్రకటనలు చేస్తున్నారు. ఫ్యాన్సీ షాపుల వద్ద చిన్న పిల్లలు గాలిపటాలు, దారం బంతులు కొనే పనిలో బిజీ బిజీ అయి పోయారు. నగరంలో ఏ వీధి చూసినా వాహనాలతో ట్రాఫిక్ జామ్ ఆదివారం రాత్రి జరిగింది. మొత్తం మీద కరోనా కష్టకాలం తరువాత అత్యంత ఘనంగా ఈ సంక్రాంతే ప్రజలు జరుపుకుంటున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.


ఏలూరు బస్టాండ్‌లో..


దెందులూరులో భోగి సంబరాలు

అంగన్‌వాడీల వినూత్న నిరసన

భోగి మంటల్లో షోకాజ్, ఎస్మా ప్రతుల దహనం

ఏలూరు కలెక్టరేట్, జనవరి 14: భోగిపండుగ రోజున అంగన్‌వాడీలు వినూత్న నిరసన చేపట్టారు. సమస్యల పరిష్కారం కోసం 34 రోజులుగా సమ్మె పోరాటం నిర్వహిస్తున్నారు. ఆదివారం కలెక్టరేట్ వద్ద ఉదయం భోగి మంటలు ఏర్పాటు చేసి ఆ మంటల్లో ఎస్మా షోకాజ్ నోటీస్ ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి.సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బెదిరింపు చర్యలకు పాల్పడడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వం దిగివచ్చేంత వరకు సమ్మె పోరాటాన్ని కొనసాగించాలని కోరారు. అనంతరం యూనియన్ నాయకురాలు కె.స్వప్న, కె.విజయలక్ష్మి, నగర కార్యదర్శి కిషోర్ మాట్లాడారు. పి.హైమావతి, కృష్ణవేణి, సీతామహాలక్ష్మి తదితరులు ఉన్నారు.


కలెక్టరేట్ వద్ద భోగి మంటల్లో ఎస్మా కాపీలను దహనం చేస్తున్న అంగన్‌వాడీలు

యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రతుల కాల్చివేత

ఏలూరు ఎడ్యుకేషన్:ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ఆర్థిక బకాయిల చెల్లింపునకు విడుదలైన జీవోలు ఇంతవరకు అమలుకాక పోవడాన్ని నిరసిస్తూ సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల కాపీలను యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జిల్లావ్యాప్తంగా పలుచోట్ల భోగి మంటల్లో వేసి తగులబెట్టారు. ఏలూరులో సీఆర్ఆర్ కళాశాల మెయిన్‌రోడ్డు, పడమరవీధి తదితరచోట్ల సంఘ జిల్లా నాయకులు జీవో నకళ్ళను భోగిమంటల్లో వేసి దహనం చేశారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి సుభాషిణి, నంబూరి రాంబాబు మాట్లాడుతూ మలిదశ ఆందోళనలో భాగంగా ఈనెల 19న జిల్లాలోని అన్ని తాలూకా కేంద్రాలు, 24న జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీలు, 31నుంచి ఫిబ్రవరి 3వరకు సామూహిక రిలే నిరాహారదీక్షలు చేపడతామన్నారు.


జీవో ప్రతులను దహనం చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

కొత్తల్లుడికి 225 వంటకాలు

కొయ్యలగూడెం, జనవరి 14: కొత్తల్లుడికి అత్తమామలు సంక్రాంతి పండుగకు 225 రకాల వంటకాలు సిద్ధం చేశారు. కొయ్యలగూడెం మండలం రాజవరంలో కాకి నాగేశ్వరరావు కుమార్తె జ్యోత్స్నకు గత ఏడాది మార్చి 16న విజయవాడకు చెందిన లోకేశ్‌సాయితో వివాహమైంది. కొత్త అల్లుడు పండుగకు రావడంతో అత్తమామలు 225 రకాల రుచులు తినిపించారు.



సంక్రాంతి.. అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

» కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్



ఏలూరు రూరల్, జనవరి 14: సంక్రాంతి పండుగ ప్రతి ఇంట సిరిసంపదలు కురిపించాలని అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ వై.ప్రసన్నవెంకటేశ్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఒక్కరూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని రైతులు వేసిన పంటలు బాగాపండి జిల్లా సర్వతోముఖాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. జేసీ బి.లావణ్యవేణి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రతిఒక్కరి జీవితంలో నూతన ఉత్సాహం, కొత్త వెలుగులు నింపాలన్నారు.

వైభవంగా గోదాదేవి కల్యాణం

లోపలి పేజీల్లో





పండుగనాడూ పొలంగట్లపైనే..!

అన్నదాతల కుటుంబాల్లో సంక్రాంతి సందడి కనుమరుగైంది. చేతికి అందివచ్చిన పంటలపై ప్రకృతి కన్నెర్రచేయడం, గిట్టుబాటు ధర అందని ద్రాక్షగా మారడం, పెట్టుబడి ఖర్చులు రాక పోవడం, యాంత్రీకరణ పనిముట్లపై వైసీపీ ప్రభుత్వం సబ్సిడీ ఎత్తివేయడంతో రైతన్నల్లో పండుగ ఆనందం ఆవిరైంది. కాసులిచ్చే పంట నట్టేట మునగడంతో నష్టాల కష్టాల్లో కొట్టు మిట్టాడుతున్నారు. పండుగనాడూ పొలం గట్లపైనే మాసూళ్లు చేసుకుంటూ గడుపు తున్నారు. మూడేళ్లుగా పంట లాభసాటిగా లేక నష్టాలబారిన పడి ఒడ్డుకు చేరేది ఎలా అన్న నైరాశ్యంలోకి వెళ్లిపోయారు. కౌలు రైతులూ సాగుకు వెనుకడుగు వేస్తున్నారు. ఒకప్పుడు పాడిపంటలతో తులతూగే పల్లెలు నేడు రైతన్న కంటనీరు చూసి బావురుమంటున్నాయి.

- అన్నదాతల్లో సంక్రాంతి సందడి కరవు
- ప్రకృతి కన్నెర్ర.. నైరాశ్యంలో రైతన్న
- ప్రభుత్వ వింత పోకడలు.. దక్కని గిట్టుబాటు ధర
- నష్టాల సాగులో సొమ్మందక దిగాలు
- రైతు కన్నీరుచూసి బావురుమంటున్న పచ్చని పల్లెలు

భీమవరం రూరల్/ముదినేపల్లి, జనవరి 14 : సంక్రాంతి పండుగ ఆనందం అన్నదాతకు లేదు. ప్రభుత్వ వింత పోకడలు.. ప్రకృతి కన్నెర్రతో కాసులు ఇచ్చే పంట కాస్తా నట్టేట మునగడంతో సొమ్ము లేక పండుగ వేళ నిరాశగా మారారు. దీంతో సంక్రాంతి పండుగ సందడి రైతన్నల్లో కనిపించడం లేదు. ఓ పక్క సార్వా పంటకు భారీ నష్టం.. మరో వైపు ప్రభుత్వ తీరుతో మూడేళ్లుగా పంట లాభసాటిగా లేక నష్టాలబారిన పడి ఒడ్డుకు చేరేది ఎలా అన్న నిరాశలోకి రైతన్నలు వెళ్లిపోయారు. సంక్రాంతి వచ్చేసరికి దాళ్వా నాట్లువేసి సార్వా పంట సొమ్ము చేతికి వచ్చి పిండి వంటలు, కొత్త దుస్తులు, బంధువులతో హడావిడిగా ఉండే రైతన్నల్లో అది ఎక్కడా కనిపించడం లేదు. గత సార్వా పంట బాగా పండి గట్టుకు చేర్చే సమయంలో తుఫాన్‌తో భారీ నష్టాలు చవిచూశారు. జిల్లాలో 85వేల హెక్టార్లలో సాగు చేస్తే 50వేల హెక్టార్లలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతింది. చివరికి పంట మాసూళ్లు ఖర్చులకే రాలేదు. పైగా ఎకరానికి రూ.25 వేలపైగా నష్టాన్ని చవిచూశారు.

ఏప్రభుత్వ హయాంలోనైనా వ్యవసాయరంగానికి యాంత్రిక పనిముట్లు అవ సరం. సబ్సిడీతో ప్రోత్సాహం ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ప్రస్తుతం 80 శాతం పనులకు యాంత్రీకరణ ఉపయోగిస్తున్నారు. అలాంటి తరు ణంలో వైసీపీ ప్రభుత్వం యాంత్రీకరణ పనిము ట్లపై సబ్సిడీ తీసివేయడంతో రైతులకు పెట్టుబడి, పని విధానం భారంగా మారేలా చేసింది. కౌలు రైతులు 50 శాతంపైగా సాగుకు వెనకడుగు వేస్తున్నారు. గడిచిన రెండేళ్లలో జిల్లాలో 10 శాతం వరకు సాగు జరగక పోవడం వంటివి చోటు చేసుకున్నాయి. అలాగే చెరకు, అరటి తోటల సాగు భూమి తగ్గిపోతూ వస్తోంది.

ఈ ఏడాది దాళ్వా సాగు వింతగా సాగుతోంది. జిల్లాలో మెట్ట ప్రాంతంలో నారుమడులు ప్రక్రియ అనుకున్న సమయానికి జరిగినప్పటికీ డెల్టా ప్రాంతం భీమవరం, వీరవాసరం, నర్సాపురం, పెనుమంట్ర, కాళ్ల పలు మండలాల్లో నిన్న మొన్నటి వరకు నారుమడుల ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. కొన్ని చోట్లయితే సార్వా పంట మాసూళ్లు ఇంకా చేస్తూనే ఉన్నారు. దీంతో మూడు రోజుల సంక్రాంతి పండుగలో రైతన్నలు తమతమ పొలం గట్లపైనే ఉండాల్సి వస్తోంది.

ముదినేపల్లి మండలంలో తుఫాన్ వల్ల సుమారు 10 వేల ఎకరాల్లో వరిపంట దెబ్బతిన్న కారణంగా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అమ్మిన ధాన్యానికి సకాలంలో ప్రభుత్వం నుంచి సొమ్ములు పడకపోవడంతో ఈ ఏడాది సంక్రాంతి పండుగ రైతుల్లో ఆనందం లేకుండా చేసింది. చేతికంది వచ్చిన పంట నీటమునిగి పాడైపోవటం, దక్కించుకున్న ధాన్యాన్ని కొనుగోలు చేసే నాథుడు లేకపోవటంతోపండుగను ఆనందంగా జరుపుకోలేని పరిస్థితి ఏర్పడింది. ముంపు నుంచి తేరుకుని ధాన్యాన్ని అమ్ముకున్నప్పటికీ ఆలస్యంగా సొమ్ములు రావటంతో పండుగఏర్పాట్లు చేసుకోలేక పోయారు. దీంతో నైరాశ్యం నెలకొంది.


రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం


పొలాన్ని దున్నుతున్న రైతు

పండుగ ఆనందం లేదు



పంట వర్షార్పణం కావటం, అమ్మిన ధాన్యానికి డబ్బులు సకాలంలో రాకపోవటంతో సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోలేకపోతున్నాం. అప్పులు తెచ్చి కూలీలకు డబ్బులు ఇవ్వాల్సి వస్తుంది. 23 రోజుల తర్వాత ధాన్యం డబ్బులు బ్యాంకుల్లో జమ కావటంతో పండుగ ఆనందాన్ని కుటుంబంలో పొందలేకపోతున్నాం.

- పుప్పాల దుర్గా ప్రసాద్, రైతు- పెదగొన్నూరు

పందేల్లో గెలుపోటములు.. కోడికత్తిదే నిర్ణయం!

- ఉమ్మడి జిల్లాలో తయారీ కేంద్రాలు
- కత్తికట్టే వ్యక్తికి డిమాండ్‌ను బట్టి సొమ్ము చెల్లింపు
- సంక్రాంతి మూడు రోజులూ ఆదాయం ఫుల్

గణపవరం, జనవరి 14: కోడిపందేల్లో గెలుపోటములను నిర్ణయించేది కోడి కత్తికే ఉందని చరిత్ర చెబుతోంది. పోరాడే సత్తా ఉన్న ఎంతటి దమ్మున్న కోడైన సరైన కత్తివేటు తగిలితే నేలకూలాల్సిందే. పందెంలో కోడికత్తికి అత్యంత ప్రాధాన్యత ఉంది. పందెంకోడికి కత్తికట్టడానికి అనుభవం ఉన్న ఓ వ్యక్తికి రోజుకు రూ. 16వేల నుంచి రూ. 25వేలు పనిని బట్టి చెల్లిస్తారంటే దీని ప్రాధాన్యత ప్రత్యేకంగా నిరూపించాల్సిన పని లేదు. కత్తుల తయారి శ్రమ, నైపుణ్యంతో కూడుకున్న వ్యవహారం. అయితే ఈ పందేల్లో దీన్ని వృత్తిగా చేసుకోవడంతో వారికి గిరాకి అధికంగానే ఉంటుంది. పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో కోడికత్తులు తయారు చేస్తుంటారు. పందేల్లో సెంటిమెంట్లు ప్రధాన భూమిక పోషిస్తాయనడంలో అతిశయోక్తి లేదు. కోడికి కత్తికట్టే వ్యక్తి హస్తవాసి మంచిదని నమ్మకం ధృడంగా ఏర్పడితే అతడిని తీసుకెళ్తారు. పండుగ మూడు రోజులు ఎంత డిమాండ్ చేస్తే అంత సొమ్ములు ఇవ్వాల్సిందే. ముఖ్యంగా కత్తి బిగింపు కట్టులోనే పందెం ఆధారపడి ఉంటుంది. కుడికాలు పిల్లవేలుకు పలుచటి కాటన్‌గుడ్డ చుట్టి అనంతరం కత్తిపెట్టి దారంతో తయారు చేసిన తాడుతోనే కడతారు. కత్తుల వినియోగం కేవలం సంక్రాంతి సీజన్‌లోనే అయినప్పటికి ఏడాదిపొడవునా కత్తుల తయారీలో నిపుణులు నిమగ్నమవుతారు. గతంలో కోడి కత్తి ఒక్కటి రూ.200 నుంచి రూ.250 వరకు ఉండేది. ప్రస్తుతం రూ.500 వరకు ధర పలుకుతోంది. భారీ వాహనాల చక్రాల బేరింగుల్లో వినియో గించే స్టేయిన్‌లెస్ స్టీల్ కట్టలతో కోడికత్తి తయారు చేస్తారు. విరిగిపోకుండా, మొనవంగిపోకుండా ఉండాలంటే బలమైన టెంపర్ కోసం ఆరుసార్లు వేడి చేస్తారు. ఎంతో సాంకేతిక నైపుణ్యంతో తయారు చేసే కత్తి కేవలం ఒక పందేనికి మాత్రమే వినియోగిస్తారు. కత్తులు లేకుండా పందెం వేస్తే జోడిలంటారు. రెండో రకం పందెంలో రెండు కాళ్లకు కత్తులు కడతారు. కొన్ని సందర్భాల్లో ఒక వేటు తోనే కోడి నేలకొరుగుతుంది. దీంతో పందేలు కేవలం ఐదు నుంచి ఏడెనిమిది నిమిషాల్లోనే ముగుస్తాయి. కత్తులు కట్టే వ్యక్తి సంపాదన మూడుపువ్వులు ఆరుకాయలుగా ఉంటుంది.


కోడి కాలుకు కడుతున్న కత్తి


కోడికత్తులు


వీధుల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కలు

భౌబోయ్..

- విచ్చలవిడిగా వీధి కుక్కలు.. భయభ్రాంతుల్లో ప్రజలు
- తక్షణమే నివారించాలని అధికారులకు వేడుకోలు

ఆకివీడు, జనవరి 14: కుక్కలతో ఆకివీడు ప్రజలు భయభ్రాంతులు చెందుతున్నారు. జంతుప్రేమతో కుక్కలను చంపకూడదని నిబంధనలుండడంతో అధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో వీధివీధికి కుక్కల బెడద పెరిగింది. పగలు, రాత్రులు అనే తేడా లేకుండా రోడ్లపై వెళ్తున్న ప్రయాణికులను, ఇళ్ల దగ్గర ఆడుకుంటున్న చిన్నపెద్ద తేడాలేకుండా ప్రతి ఒక్కర్ని కాటేస్తున్నాయి. స్థానిక కోసూరి వీధిలో ఇంటి దగ్గర ఆడుకుంటున్న బాలుడి చేతిని కరవడంతో కుట్లు పడ్డాయి. వృద్ధుడిని కరవడంతో జనం ఆందోళన చెందుతున్నారు. బయటకు వెళ్లాలంటే భయమేస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు, అధికారులు వెంటనే చర్యలు చేపట్టి కుక్కలను నివారించాలన్నారు.

దొంగకు దేహశుద్ధి

మండవల్లి, జనవరి 14: మండలంలోని శోభనాద్రిపురం అగ్రహారంలో దొంగతనానికి పాల్పడిన ఓ యువకుడికి దేహశుద్ధి చేశారు. అయ్యవారి రుద్రవరం గ్రామానికి చెందిన యువకుడు మద్యం మత్తులో భైరవపట్నం శివారు అగ్రహారం జాతీయ రహదారి పక్కనే బడ్డీ కొట్టులో దొంగతనానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు అతడిని కట్టేసి దేహశుద్ధి చేశారు.


దొంగను కట్టేసిన గ్రామస్థులు

శేషాచలంపై అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు




కొండపై దూడా బసవన్నల సందడి.. కళారూపాలను చూస్తున్న భక్తులు, తిరువీధుల్లో విహరిస్తున్న శ్రీవారు

ద్వారకాతిరుమల, జనవరి 14: చిన్నతిరుమలేశుని శేషాచలంపై సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని అనివేటి మండప సమీపంలో అట్టహాసంగా నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఆలయ ఈఓ వేంద్ర త్రినాథరావు దంపతులు స్వామివారి చిత్రపటానికి పూజలు చేసి, భోగిమంటలను వెలిగించారు. పూరిగుడిసె, కట్టెలపొయ్యి, రంగవల్లులు, ధాన్యం రాశులు, ఎడ్లబళ్లు, వృషభ, అశ్వాలు, కోడిపుంజులు, కళాకారుల విన్యాసాలతో పండుగ శోభను సంతరించుకుంది. గజలక్ష్మి సందడి చేసింది. భక్తులు ఉల్లాసంగా పాల్గొన్నారు.

భోగి ఉత్సవం రాత్రి క్షేత్రపురవీధుల్లో వైభవంగా జరిగింది. తొలుత ఆలయ ప్రాంగణములో ఉత్సవమూర్తులను తొళక్కవాహనంపై ఉంచి అలంకరించి అట్టహాసంగా క్షేత్రంలో ఊరేగించారు.

నేత్రపర్వం.. ధనుర్మాసోత్సవం

భోగి పర్వదినాన తొళక్కవాహనంపై ఉభయదేవేరులు, గోదాదేవితో కొలువు తీరిన చిన్నతిరుమలేశుడు క్షేత్రపురవీధుల్లో ఊరేగారు. ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో తిరుప్పావై సేవలు ఘనంగా జరుగుతున్నాయి. విలాసమండపంలో కొలువైన మూర్తులకు అర్చకులు పూజాదికాలు జరిపారు.

రమణీయం.. గోదా శ్రీరంగనాథుల కల్యాణం


శ్రీవారి క్షేత్రంలో గోదా శ్రీరంగనాథుల కల్యాణం

ద్వారకాతిరుమల/ జంగారెడ్డిగూడెం: గోదా, శ్రీరంగనాథల దివ్య కల్యాణం శ్రీవారి క్షేత్రంలో కడు రమణీయంగా జరిగింది. శ్రీరంగనాథుని భక్తురాలైన గోదాదేవి ధనుర్మాసంలో నెల రోజులపాటు పాసురాల ద్వారా స్వామివారిని కీర్తించి అనంతరం పరిణయ మాడతారు. నిత్యకల్యాణ మండప ఆవరణలో అర్చకులు కల్యాణతంతును ప్రారంభించారు. సుముహూర్త సమయంలో నూతనవధూవరుల శిరస్సులపై జీలకర్ర, బెల్లం ధరింపచేశారు. భక్తుల గోవిందనామస్మరణలు, డోలు, సన్నాయివాయిద్యాలు, వేదమంత్రోచ్చరణల నడుమ మాంగల్యధారణ, తలంబ్రాలు ఘనంగా జరిపారు.


గోకుల తిరుమల పారిజాతగిరిలో..

జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరిలో ధనుర్మాసం 29వ రోజైన ఆదివారం తిరుప్పావై ప్రవచనం నిర్వహించారు. ఆరాధన, తోమాలసేవ, బాలభోగ నివేదన తీర్థప్రసాద గోష్ఠి జరిపారు. భోగిపండుగను పురస్కరించుకుని గోదా రంగానాథుల కల్యాణోత్సవం అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు అత్యంతవైభవంగా నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు అష్టోత్తర పూజలు చేశారు. వికాస తరంగిణి సభ్యులు అప్పారావు మాస్టర్ నేతృత్వంలో భక్తులకు అన్నప్రసాదం వితరణ గావించారు. గంగాధర్, జగపతిరాజు, రెడ్డిరంగ ప్రసాద్, ధనరాజు, అబ్బిన దత్తాత్రేయ, వాసవిశాయి నగేష్ పాల్గొన్నారు.



భోగిమంట వేస్తున్న ఎమ్మెల్యే రామానాయుడు, గంగిరెద్దు ప్రదర్శన

భోగిమంటలు, హరిదాసు కీర్తనలు..

పాలకొల్లు టౌన్, జనవరి 14: ధర్మారావు ఫౌండేషన్ ఛైర్మన్, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సంక్రాంతి సంబరాలు సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దంపట్టాయి. స్థానిక బీఆర్‌ఎంవి ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో జరిగిన సంబరాల్లో నియోజకవర్గ నలుమూలల నుంచి వేలాది సంఖ్యలో కుటుంబ సమేతంగా తరలివచ్చి సందడి చేశారు. ప్రాంగణంలో సంక్రాంతి పల్లె వాతావరణం చోటుచేసుకుంది. ముఖద్వారం వద్ద ఏర్పాటు చేసిన గ్రామదేవతకు ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పూజ చేశారు. నిలువెత్తు శివుడు, నంది విగ్రహాలు ఆకట్టుకున్నాయి. గంగిరెద్దుల సన్నాయిలు, భోగిమంటలు, హరిదాసు కీర్తనాలు, బొమ్మల కొలువు, కోలాటాలు, ప్రముఖుల చిత్రాలు, పిండివంటలు, పచ్చని ఆకులతో స్టాల్, గోరింటాకు, పిల్లల ఊయాల, రోలు రోకలి, రచ్చబండ, పెద్దగోపురం, నాగలితో బండిచక్రాలు, లాంతారు, ధాన్యం, కంకుళ్లు, బల్ల, గ్రామీణప్రాంత తాటాకిళ్లు, పెంకిటిళ్లు, రంగురంగుల ముగ్గులు, ధాన్యం బస్తాలు, అరటిచెట్టు గెలలు, గాలిపటాల ఫొటో సెట్టింగ్, నుయ్యి, గూడిబండి, బండిచక్రాలు, రెండుబళ్లు, ట్రాక్టరు, పొట్టేలు, ఆవులు, కోళ్ల సంక్రాంతి సంబరాలకు ప్రతీకలుగా నిలిచాయి. పిలలు నుంచి పెద్దలు వరకూ సెల్ఫీలు దిగారు.

సినీనటుడు, మిమిక్రీ ఆర్టిస్టు శివారెడ్డి మిమిక్రీ నవ్వులతో ముంచెత్తింది. సినీ గాయకురాలు శ్రావణిభార్గవి పాటలు అలరించాయి. జబర్దస్త్ టీమ్ రాకెట్ రాఘవ, గాలిపటాల సుధాకర్, మోహన్, బాబీల అభినయం నవ్వుల వర్షం కురిపించాయి. సత్య సంగీత విభావరి ఆకట్టుకుంది. విశాఖపట్టణంకు చెందిన షాడో, మిర్రర్ నటన, కాంతారా, హవర్ బోర్డు వంటి ప్రదర్శనలు అదరహో అనిపించాయి. చిన్నారుల నృత్యప్రదర్శనలు కనువిందు చేశాయి. వివిధ పోటీల్లో గెలిపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. రాజకీయ ప్రముఖులు, మేధావులు పాల్గొన్నారు.


అమ్మను దర్శించుకుంటున్న భక్తులు

భక్తులతో మావుళ్లమ్మ ఆలయం కిటకిట

భీమవరంటౌన్, జనవరి 14 : సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని మావుళ్లమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అమ్మను దర్శించుకునేందుకు భక్తులు క్యూకట్టారు. ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ, ఛైర్మన్ మానేపల్లి నాగన్నబాబు, ధర్మకర్తలు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నేడు, రేపు ఆలయంలో..

మావుళ్లమ్మ 60వ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం బోలిశెట్టి చేతన (భీమవరం)వారిచే భగవద్గీత పారాయణం, సాయంత్రం గోగులమ్మ భజన సమాజం(భీమవరం) వారి భజన. కవురు కళ్యాణి (వీరవల్లి పాలెం)వారిచే అన్నమాచార్యసంకీర్తన, యడవల్లి బ్రదర్స్ (తాడేపల్లిగూడెం) వారిచే బుర్రకథ, జగత్ విజేత నాట్యమండలి (మిలటరీ మాధవరం)వారిచే దేవి మహత్యం నాటకం. మంగళవారం మావుళ్ళమ్మ భజన సమాజం (మహదేవపట్నం) వారి భజన, కొల్లాటి మావుళ్ళరాజు (భీమవరం) వీరబ్రహ్మంగారి తత్వల ఆలాపన, శ్రీనివాస కూచిపూడి నృత్య నికేతన్ (భీమవరం) వారిచే కూచిపూడి నృత్యం, జయకూచిపూడి నాట్య కళాక్షేత్రం (భద్రాచలం)వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన, మావుళ్ళమ్మ నాట్యమండలి రంగస్థల అణిముత్యాలు.

17న సికింద్రాబాద్‌కు ప్రత్యేక రైలు

నరసాపురం, జనవరి 14: సంక్రాంతి ప్రయాణికుల రద్దీని పరిగణనలోకి తీసుకుని ఈనెల 17న నరసాపురం-సికింద్రాబాద్‌ల మధ్య ప్రత్యేక రైలు నడుపుతున్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ రైలు 07251 నంబర్‌తో సాయంత్రం ఆరు గంటలకు నరసాపురంలో బయలుదేరి ఉదయం ఐదు గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. పాలకొల్లు, భీమవరం, టౌన్, ఆకివీడు కైకలూరు, గుంటూరు మీదుగా ఈ రైలు నడవనుంది.


అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన

పోడూరు, జనవరి 14: ఎన్నికలు సమీపిస్తున్నందున అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా ఈవీఎంల్లో ఓటు వేసే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. పెనుమదం సచివాలయం వద్ద తహసిల్దార్ ఆర్.వి.కృష్ణారావు పర్యవేక్షణలో ఓటర్లతో ఓటు వేయించారు. ఆర్‌ఐ కందుల రాంబాబు, ఈవీఎం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎస్.వర్మ, వీఆర్వోలు బి.ఏసుబాబు, ఎస్‌వి.మెహర్‌బాబా, చంద్రశేఖర్, రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ఓటమి భయంతోనే దుష్ప్రచారం

నూజివీడు, జనవరి 14: ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావును ఓటమి భయం వెంటాడుతోందని, అందుకే బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీపై దుష్ప్రచారం చేస్తున్నారని టీడీపీ నియోజకవర్గ నేత నూతక్కి వేణుగోపాలరావు ధ్వజమెత్తారు. భవిష్యత్తుకు గ్యారెంటీ ఓటీపీల విషయమై పోలీసులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటనపై ఆదివారం ఆయన మాట్లాడుతూ, ఓటీపీలు చెబుతే డబ్బులు పోతున్నాయంటూ అసత్యప్రచారానికి ఎమ్మెల్యే దిగుతున్నారన్నారు. దీన్ని నిరూపించగలరా అని ప్రశ్నించారు. రాష్ట్రప్రభుత్వం వలంటీర్ల ద్వారా గడప గడపకు అంటూ ప్రభుత్వ పథకాలను ఏ విధంగా ప్రచారం చేసుకుంటోందో అలాగే టీడీపీ తాను అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలపై అవగాహన కల్పిస్తోందన్నారు. చెరుకూరి దుర్గాప్రసాద్, ముసునూరు రాజా, వెంకటరెడ్డి, సత్యనారాయణ, సురేష్, నాగరాజు, దాసరి స్వామి, పర్వతనేని సాయి, నూతక్కి హరిబాబు, రవికుమార్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

బక్కెట్లో హీటరు పెట్టి నీళ్లు కాస్తుండగా..

విద్యుదాఘాతంతో బాలిక మృతి


మృతి చెందిన అనూష

ఏలూరు క్రైం, జనవరి 14 : విద్యుదాఘాతానికి ఓ విద్యార్థిని మృత్యువాత పడింది. బక్కెట్లో హీటరు పెట్టి నీళ్లు కాస్తుండగా కరెంటు స్విచ్ ఆపకుండా ఓ బాలిక నీళ్లలో చేయి పెట్టడంతో విద్యుత్ షాక్‌నకు గురై మృతిచెందింది. వివరాలివి. ఏలూరు కబడీగూడేనికి చెందిన కందుల అనూష (12) తల్లి చిన్ననాడే చనిపోయింది. తన సోదరితో కలిసి మేనమామ వద్ద ఉంటూ వట్లూరు గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతోంది. సెలవుల్లో ఏలూరులోని ఎమ్మార్సీ కాలనీలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లింది. ఆదివారం సాయంత్రం స్నానం చేయడానికి బక్కెట్ లో నీళ్లపోసి హీటరుపెట్టి కాస్తుండగా నీళ్ల వేడి ఎక్కాయోలేదో అని కరెంటు స్విచ్ ఆపకుండా చేయి పెట్టింది. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌నకు గురై కేకలు వేస్తూ అలా ఉండిపోయింది. ఇది గమనించిన ఆమె బాబాయ్ వెంటనే స్విచ్ ఆపి బాలికను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. టూటౌన్ ఎస్‌ఐ కె.శుభాకర్ తన సిబ్బందితో ఆసుపత్రికి వచ్చి మృత దేహాన్ని పరిశీలించారు. బంధువుల నుంచి వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు.

మోటార్ బైక్‌ల ఢీ.. ఒకరికి గాయాలు

లింగపాలెం, జనవరి 14: ప్రధాన రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలివి. ఏలూరుకు చెందిన కనపర్తి అక్షయ్, సింగగూడెంకు చెందిన లోచర్ల వెంకటేశ్వరరావు ద్విచక్ర వాహనాలపై వస్తూ లింగపాలెం వద్ద రహదారిపై ఎదురెదురుగా ఢీ కొన్నారు. వెంకటేశ్వరరావు కాలుకు తీవ్ర గాయమైంది. స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లారు. ప్రథమచికిత్స అనంతరం ఏలూరు ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఆరుగురు హిజ్రాలకు గాయాలు

తణుకు, జనవరి 14: మండలంలోని తేతలి గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో హిజ్రాలకు గాయాలయ్యాయి. వివరాలివి. ఓ ఆటోలో ఆరుగురు హిజ్రాలు ఉండ్రాజవరం మండలం వడ్లూరు వైపు వెళుతున్నారు. తేతలి వద్ద ఎదురుగా వచ్చి కారు ఢీ కొట్టింది. ఆటో బోల్తా కొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న హిజ్రాలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు.

పాలమూరులో మహిళకు తీవ్రగాయాలు

పెనుమంట్ర, జనవరి 14 : మండలంలోని బ్రాహ్మణ చెరువు- వీరవాసరం రహదారిలోని పాలమూరు వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. వివరాలివి. పాలమూరుకు చెందిన చిట్టూరి వరలక్ష్మి రోడ్డు దాటుతుండగా మోటార్ సైకిలిస్టు ఢీకొనటంతో తీవ్రంగా గాయపడింది. తలకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు 108 కు సమాచారం అందించారు. హుటాహుటిన చేరుకున్న సిబ్బంది వైద్యసేవలను నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బైక్ నడుపుతున్న యువకుడికి గాయాలయ్యాయి.

కారు అద్దాలు పగలగొట్టి చోరీ

కాళ్ళ జనవరి 14: నర్సాపురం ఎంపీ కనుమూరి రఘురామకృష్ణరాజు ఇంటి వద్ద నిలిపి ఉన్న కారు అద్దాలు పగలగొట్టి నగదు అపహరించినట్టు అందిన ఫిర్యాదు మేరకు ఆదివారం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలివి. పెనుమంట్ర మండలం ఆలమూరుకు చెందిన ఇందుకూరి శ్రీనివాసరాజు కాళ్ళ మండలం పెదఅమిరంలో ఉన్న ఎంపీ రఘురామ కృష్ణరాజును కలిసేందుకు ఆదివారం మధ్యాహ్నం ఆయన ఇంటి ముందు కారు ఆపి ఎంపీని కలిసేందుకు లోపలికి వెళ్లారు. తిరిగి బయటికి రాగా తన టయోటా కారు ఎడమ వైపు ముందు భాగంలో అద్దాలు పగలకొట్టి బ్యాగ్‌లో ఉన్న సుమారు రెండు లక్షల నగదు అపహరించారు. శ్రీనివాస రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ వీరభద్రం తెలిపారు.

లభ్యంకాని రూపాదేవి ఆచూకీ

- కృష్ణానదిలో కొనసాగుతున్న గాలింపు


రూపాదేవి (ఫైల్)

పెదవేగి, జనవరి 14: తోటికోడళ్ల అదృశ్యం.. ఆపై ఆత్మహత్య ఘటనలో చిన్నకోడలు మృతదేహం లభ్యం కాగా, పెద్దకోడలు రూపాదేవి ఆచూకీ లభించలేదు. వివరాలివి. మండలంలోని పినకిడిమికి చెందిన రూపాదేవి, స్వాతిలకు అదే గ్రామానికి చెందిన పాలపాటి కామరాజు, తిరుపతమ్మ కుమారులు శ్రీనివాస్, శివసాయిలతో వివాహం జరిగింది. వరకట్న వేధింపులు ప్రారంభం కావడం, గ్రామ పెద్దలు సర్దిచెప్పడం జరుగుతూ వచ్చింది. వేధింపులు ఎక్కువ కావడంతో శుక్రవారం మధ్యాహ్నం తోటికోడళ్లిద్దరూ ఇంటి నుంచి వెళ్లిపోయారు. విజయవాడ చేరుకున్న ఆ ఇద్దరు శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్వాతి(33) మృతదేహం లభ్యం కాగా, ఆదివారం పంచనామా, శవపరీక్ష నిర్వహించి మృతదేహాన్ని బంధువు లకు అప్పగించామని ఎస్‌ఐ ఎం.లక్ష్మణ్ తెలిపారు. రూపాదేవి ఏమైందనేది తెలియరాలేదని, కృష్ణా నదిలో గాలింపు చేపట్టామని చెప్పారు. నిందితులైన అత్తమామలు తిరుపతమ్మ, కామరాజును అరెస్టు చేశామని పేర్కొన్నారు. భర్తలైన అన్నదమ్ములు శ్రీనివాస్, శివసాయి పరారీలో ఉన్నారన్నారు.

కోడిపందేలు, పేకాట శిబిరాలపై దాడి

లింగపాలెం/ఆకివీడు, జనవరి 14: వేర్వేరు ప్రాంతాల్లో కోడిపందేలు, పేకాట శిబిరాలపై ఆదివారం పోలీసులు దాడి చేశారు. 27 మందిని అరెస్ట్ చేసి రూ.19,500 స్వాధీనం చేసుకున్నారు. అయ్యప్పరాజుగూడెం, కొత్తపల్లి, ధర్మాజీగూడెం గ్రామాల్లో కోడిపందేలు నిర్వహిస్తున్న నలుగురిని అరెస్ట్ చేశారు. రెండుకోళ్లు, రెండు కోడి కత్తులు, రూ.2,150 స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని రూ. రెండువేలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఐ చెన్నారావు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు. ఆకివీడు మండలంలో తొమ్మిది కేసులు నమోదు చేసి (కోడి పందేలు- ఐదు, పేకాటలు-నాలుగు) 21 మందిని అరెస్టు చేసి రూ.15,400 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ బత్తిన నాగబాబు తెలిపారు.



దెందులూరులో సంక్రాంతి సంబరాల్లో భోగి మంట

సంక్రాంతి సంబరాలు

దెందులూరు, జనవరి 14: దెందులూరులో రామదండు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యావేత్త మోటపర్తి రాజా, రాజేశ్వరి దంపతులు, సంపంగి తిలక్ వెంకటలక్ష్మి దంపతులు, సుగ్గిశెట్టి నూకరాజు, పద్మశ్రీ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజాము 4 గంటలకు వేదమంత్రాల నడుమ భోగి మంట వేశారు. 220 మంది బాలికలలు సంప్రదాయ దుస్తులు దరించి ప్రదర్శన చేశారు, గంగిరెద్దు డుడు బసవన్న ప్రదర్శన చేశారు, సంప్రదాయ ముగ్గులు పోటీలు నిర్వహించారు. అనంతరం ఆటల పోటీలను నిర్వహించి 160 మంది చిన్నారులకు బహుమతులను అందజేశారు. వందలాది మంది వేడుకల్లో గ్రామస్తులు పాల్గొన్నారు. రకరకాల పిండి వంటలు వండి ప్రదర్శించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే, ఎంపీ

దెందులూరు గ్రామంలోని ఇంద్రవనంలో గ్రామదీప్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్రాతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు సంక్రాంతి పండుక వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారులు నృత్య ప్రదర్శ నలు చేశారు. గ్రామ దీప్ చైర్మన్ మనోహరి, పలువురు పాల్గొన్నారు.

భోగి మంటల వెలుగుల్లో తెలుగు లోగిళ్లు

ఏలూరు కల్చరల్: జిల్లావ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. పండుగ శోభతో తెలుగులోగిళ్ళు కళకళలాడుతున్నాయి. వాడవాడలా ఆదివారం తెల్లవారుజామున భోగిమంటలు వేసి సందడిగా గడిపారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల సంకీర్తనలు, జంగమదేవరల ఆశీర్వచనాలు, కళారూపాలతో వైభవంగా వేడుకలు జరిగాయి. తెలుగులోగిళ్ళలో భోగి సంబరాలు అంబరాన్నంటాయి. వేకువ జామున భోగిమంటలు వేసి బంధుమిత్రులతో కలిసి జనం సందడి చేశారు. చిన్నారులకు బోగిపండ్లు పోసి సంప్రదాయంగా వేడుకలు జరుపుకున్నారు. రంగవల్లులతో వాకిళ్ళను సుందరంగా తీర్చిదిద్దారు. బోగభాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ బోగిమంటవేసి చిన్నారులపై బోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల సంకీర్తనలు, బోగిమంటల మధ్య చిన్నాపెద్ద నృత్యాలు చేసి సందడిగా గడిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను నేటితరం వారికి తెలిపే విధంగా ఏర్పాటు చేశారు. పల్లెటూరి వాతావరణం ప్రతిబించడంతో పాటు చిన్ననాటి మధురస్మృతులు గుర్తుకువచ్చాయని పలువురు పేర్కొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



భోగి మంట వేస్తున్న రెడ్డి అప్పలనాయుడు

ఏలూరుకార్పొరేషన్, జనవరి 14 : జనసేన పార్టీ ఆధ్వర్యంలో తూర్పువీధిలోని శివయ్య గుడి సెంటర్‌లో ఆదివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. జనసేన జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో హనుమాన్‌నగర్, ఎన్టీఆర్ కాలనీ, శివయ్యగూడెం సెంటర్లలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. భోగి మంటలు, యువతీ యువకులు ఆటపాటలు, వీర మహిళలు కోలాట నృత్యాలు, కర్రసాము, మహిళలు పంచ రంగుల రంగవల్లులతో ఆహ్లాదపరిచారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో సంక్రాంతి సందడి నెలకొంది. నారా శేషు, వీరంకి పండు, కందుకూరి ఈశ్వరరావు, నగిరెడ్డి కాశీనరేష్, బొత్స మధు, సరిది రాజేష్ తదితరులు కోలాహలంగా పాల్గొన్నారు. మ్యూజికల్ చైర్స్, స్పూన్ గేమ్స్ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లోని విజేతలకు అప్పలనాయుడు బృందం బహుమతులు అందజేశారు.

● కొయ్యలగూడెం: ఘనంగా సంక్రాంతి సంబరాలు మండలంలో ఘనంగా జరుగుతున్నాయి. ముగ్గుల పోటీలు, వివిధ వేషధారణల తో గ్రామంలో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. కొయ్యలగూడెం పట్టణంలోని పెనుమత్స శ్రీనివాసరాజు సంక్రాంతి పండుగ వైభవాన్ని చాటేలా ప్రత్యేక ముగ్గులపోటీలతో పాటు వివిధ అలంకరణలతో గ్రామాల్లో ఉండే సంక్రాంతి ఉట్టిపడేలా ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లు చూడటానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.

● పోలవరం: భోగి పండుగ సందర్భంగా మండలంలో పలుచోట్ల భారీ భోగి మంటలు వేసి భోగి పండుగను ఘనంగా నిర్వహించారు.

● చింతలపూడి: భోగి పండుగ సందర్భంగా సందర్భంగా రాష్ట్ర ఫైర్ అండ్ డిజాస్టర్ సర్వీస్ మేనేజ్‌మెంట్ డీజీపీ పి.వి.సునీల్‌కుమార్ సొంత గ్రామంలో ఇంటి వద్ద భోగి మంటలను వేశారు. అంబేద్కర్ ఇండియా మిషన్ సంస్థ పేరుతో కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రతీ ఇంటి ముందు రంగుల ముగ్గులతో అలరించాయి. దీంతో సంక్రాంతి శోభ కనిపించింది.

● పెదపాడు: ప్రతి ఒక్కరూ భోగభాగ్యాలతో సంతోషంగా జీవించాలని, చిన్నారులు ఆయుష్షు వృద్ధిని కోరుతూ పెదపాడు గ్రామంలోని రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి దేవాలయంలో చిన్నారులకు భోగి పళ్ల పోశారు. స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

● పెదపాడు : గోగుంట గ్రామానికి చెందిన పలు కుటుంబాలకు చెందినవారు వ్యాపార, ఉద్యోగ రీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. వారంతా సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అదే గ్రామానికి చెందిన కాకరాల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామస్తుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. భోగి మంటలు, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

● పెదవేగి: సంక్రాంతి అంటే మగువులకు ఎంతో ఇష్టమైన రోజు. సంక్రాంతి నెల ప్రారంభమైన దగ్గనుంచి నెలరోజులపాటు రంగురంగుల రంగవల్లులు ఇంటి ముంగిట్లో కనువిందు చేస్తాయి. మరిముఖ్యంగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగ మూడురోజులు మరింత అందంగా ముంగిట రంగవల్లులు అలరిస్తాయి. ఇదే తరహాలో పెదవేగి మండలం లక్ష్మీపురంలో ఓ యువతి ఇంటి ముంగిట పాలపొంగలి తయారు చేస్తున్న మగువ, వీణపై పురివిప్పి నాట్యం చేస్తున్న నెమలి వంటి చిత్రాలను అందమైన రంగులతో మరింత అందంగా తీర్చిదిద్దింది.



దెందులూరు సంక్రాంతి సంబరాల్లో యువతుల సందడి



జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురంలో పందేలు



బుట్టాయగూడెం మండలంలో గుండాట



కొయ్యలగూడెం మండలంలో కోడిపందేలు



టి.నరసాపురం మండలంలో పందేల జోరు

బరి తెగింది

జిల్లాలో యథేచ్ఛగా కోడిపందేలు, జూదం బరుల వద్ద ఏరులైపారిన మద్యం

జిల్లాలో కోడిపందేలు, జూదం యథేచ్ఛగా జరిగాయి. పందేల బరుల వద్ద తాత్కాలికంగా మద్యం దుకాణాలు వెలిశాయి. జంగారెడ్డిగూడెం మండలంలో లక్కవరం, శ్రీనివాసపురం, గుర్వాయి గూడెం, పేరంపేట, ఎ.పోలవరం గ్రామాల్లో పట్టణంలోని సుబ్బంపేటతో పాటు పలు ప్రదేశాల్లో యథేచ్ఛగా కత్తులు కట్టి కోడిపందేలు నిర్వహిం చారు. గుండాట, పేకాట, మద్యం బెల్టు షాపులు కూడా వెలిశాయి. ఏజెన్సీ ప్రాంతంలో సంక్రాంతి పండుగ సందర్భంగా విచ్చలవిడిగా కోడిపందేలు జరిగాయి. బుట్టాయగూడెం మండలం దుద్దుకూరులో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు డింకీ పందేలతో కోడిపందేలను ప్రారంభించారు. పలుచోట్ల పందెం బరులను వైసీపీ జెండా రంగులతో నింపి స్వామిభక్తిని చాటుకున్నారు. డే అండ్ నైట్ పందేలకు ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేశారు. పేకాట, గుండాట జోరుగా సాగింది. భీమడోలు మండలంలో గుండుగొలను, భీమడోలు, పోలసాన పల్లి, అంబర్‌పేట, కురెళ్ళగూడెం, పూళ్ళ, కొల్లేరు గ్రామాల్లో భారీ ఎత్తున కోడిపందేలు నిర్వహించారు. గుండుగొలనులో కోడిపందేలు, కోసుపేకాట, గుండాటలను జరిపేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక షామి యానాలతో పందిళ్ళు ఏర్పాటు చేసి కోడిపందేలు నిర్వహించారు. రాత్రి సమయంలో కూడా పందేలు జరిగేందుకు విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు. మద్యం అమ్మకాలు బహిరంగంగానే జరిగాయి. గుండుగొలనులో అటు అధికార పార్టీ ఒక బరి, గ్రామస్తుల ఆధ్వర్యంలో మరో బరి ఏర్పాటు చేశారు. తొలి రోజు లక్షలాది రూపాయలు చేతులు మారాయి. కొయ్యలగూడెం మండలంలో కోడిపందేలు జోరుగా ప్రారంభమయ్యాయి. నిర్వాహకులు కోడి పందేలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రామనుజపురం, గవరవరం, రాజవరం, బయ్యన్నగూడెం గ్రామాల్లో పెద్ద ఎత్తున కోడిపందేలు కొనాసాగుతున్నాయి. తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రం నుంచి కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి కోడిపందెలు వీక్షిస్తున్నారు. ఏలూరు రూరల్ మండలంలో కోడిపందేలు, గుండాట బరులు వెలిశాయి. కోళ్ళకు కత్తికట్టి బరిలో దింపారు. కొమడవోలు, చాటపర్రు, జాలిపూడి, గుడివాకలంక, ప్రత్తికోళ్ళలంక, పైడి చింతపాడు, శ్రీపర్రు, కోమటిలంక ప్రాంతాల్లో బారీ ఎత్తున బరులు ఏర్పాటుచేసి పందేలు నిర్వహించారు. టి.నరసాపురం మండలంలో కోడిపందేలు యథేచ్ఛగా నిర్వహించారు. టి.నరసాపురం, బందంచర్ల, తిరుమలదేవిపేట, అప్పలరాజుగూడెం, బండివారిగూడెం గ్రామాల్లో కోడి పందేలతో పాటు పేకాట, గుండాట జోరుగా సాగింది. చింతలపూడి మండలం రాఘవాపురం, చింతంపల్లి, రేచర్ల, చింతలపూడి గ్రామాలతోపాటు పల్లెల్లో విచ్చలవిడిగా కోడి పందేలు జరిగాయి. కొన్నిచోట్ల గుండాట, కోసాట, పేకాట జోరుగా సాగాయి. రాఘవాపురం, చింతంపల్లి గ్రామాల్లో జరుగుతున్న పందేలకు తెలంగాణ ప్రాంతం నుంచి కార్లు, బైక్‌లు వేసుకుని భారీగా వచ్చారు. పెదపాడు మండలంలో పలు గ్రా మాల్లో కోడిపందేలు, కోసాటలు జోరుగా సాగాయి. కుక్కునూరు మండలం కుక్కునూరు, చీరవల్లి, వేలేరు గ్రామాల్లో వైసీపీ నాయకులు కోడిపందేలు ప్రారంభించారు. తెలంగాణలోని భద్రాచలం, మణుగూరు, కొత్తగూడెం, పా ల్వంచ, అశ్వారావుపేట ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చారు. రూ.50వేలు వరకు నడిచినట్లు సమాచారం. గుండాట, లోన బయట, పేకాట జోరుగా సాగాయి. ఉంగుటూరు మండలంలో కోడి పందేలు, కోతాట, జూదం పెద్ద ఎత్తున నిర్వహించారు. ద్వారకా తిరుమల మండలం తిమ్మాపురం, పి.కన్నాపురం, తిరుమలంపాలెం, గుణ్ణంపల్లి, దొరసానిపాడు, ఎం. నాగులపల్లి, వెంకటకృష్ణాపురం, రాళ్లకుంట తదితర గ్రామాల్లో ఆదివారం కోడిపందేలు యథేచ్ఛగా జరిగాయి. పెదవేగి మండలంలో కోడి పందేలు యథేచ్ఛగా జరిగాయి. కొండలరావుపాలెం, జానంపేట, లక్ష్మీపురం, కూచింపూడి, వేగివాడ, న్యాయంపల్లి తదితర గ్రామాల్లో భారీఎత్తున కోడిపందేలు నిర్వహించారు. జూద శిబిరాలు ఉండనే ఉన్నాయి. తొలిరోజే లక్షల్లో సొమ్ము చేతులు మారింది. హైదరాబాద్ వంటి నగరాల నుంచి పందేలరాయుళ్ళు తరలివచ్చారు. స్వగ్రామం కొండల రావుపాలెంలో దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కోడిపందేలను తిలకించారు.

జంగారెడ్డిగూడెం, బుట్టాయగూడెం, ఏలూరు రూరల్, టి.నరసాపురం, చింతలపూడి, పెదపాడు, కుక్కునూరు, ఉంగుటూరు, పెదవేగి, భీమడోలు, కొయ్యలగూడెం, ద్వారకా తిరుమల



చేబ్రోలులో గోదాదేవి కల్యాణం



ఏలూరులో చిన్నారుల నృత్యప్రదర్శనలు, బహుమతి అందుకున్న నిత్యశ్రీ





రాట్నాలమ్మ అమ్మవారు



ఏలూరులో గోదా రంగనాథుల కల్యాణం



రంగాపురంలో గోదాదేవి కల్యాణం

వైభవంగా గోదా కల్యాణం

ఏలూరు కార్పొరేషన్, జనవరి 14 : రామచంద్రరావుపేట వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీవారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం భోగి పండుగ కావడంతో ఆలయ ప్రాంగణంలో గోదా రంగనాథ స్వాముల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కూచిపూడి నృత్యాలు, వేద మంత్రాల నడుమ నిర్వహించారు. ఒకపక్క కళ్యాణ మహోత్సవం, మరోపక్క కూచిపూడి నృత్య ప్రదర్శన, వేద మంత్రోచ్చరణ ఆకట్టుకుంది. ఆలయ ఈవో నాగం సన్యాసిరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ తోలేటి శ్రీనివాస్, ధర్మకర్తలు భక్తులకు ఏర్పాట్లు చేశారు. గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక విద్యుద్దీపాలంకరణ ఏర్పాటు చేశారు. తొలుత శ్రీవారికి, అమ్మవార్లకు అభిషేకాలు, అర్చనలు, తిరుప్పావై ప్రవచనలు, గోవిందనామ సంకీర్తనలను ఆలపించారు. భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణలు నిర్వహించారు.

● ఏలూరు టూటౌన్: తొలిసారిగా కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించిన మోర్ల నిత్యశ్రీ అవార్డు అందుకోవడమే కాకుండా పలువురు ప్రసంశలు అందుకుంది. శ్రీవెంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో శ్రీవారి శ్రీసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా చిన్నారి నిత్యశ్రీ కూచిపూడి నృత్యప్రదర్శన చేసింది. నిత్యశ్రీ కేంద్రీయ విద్యాలయంలో 3వ తరగతి చదువుతుంది. పోలీస్‌డిపార్ట్‌మెంట్‌లో పని చేసే రాంబాబు, వెంకటలక్ష్మిల దంపతుల కూతురు నాగమణి, బద్దుదేవ్ నాట్యబృందం ఆధ్వర్యంలో నృత్యప్రదర్శనలు జరిగాయి.

● లింగపాలెం: రంగాపురంలోని శ్రీసత్యదేవుని ఆలయంలో గోదాదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు. రెండో అన్నవరంగా ప్రసిద్ధిచెందిన శ్రీసత్యదేవుని ఆలయంలో బోగిపర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు శేషాచార్యులు, వేణుగోపాలాచార్యులు అమ్మవారికి కల్యాణం జరిపించారు. ఈ కల్యాణానికి మండలం నుంచేకాకుండా వివిధ మండలాల నుంచి వేలాదిమంది భక్తులు హాజరు అయ్యారు.

● ఉంగుటూరు: చేబ్రోలు పాండురంగ స్వామి ఆలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం భక్తుల మధ్య కళ్యాణం జరిపించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

రాట్నాలమ్మకు ప్రత్యేక పూజలు

పెదవేగి: రాట్నాలకుంట శ్రీరాట్నాలమ్మవారికి భోగి పండుగ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. సుదూర ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని, పూజలు జరిపారు. అమ్మవారికి ఎంతో ప్రీతిపాత్రమైన పాలపొంగలి నైవేద్యం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు పావులూరి సత్యనారాయణశర్మ, రుద్రపాక మోహన దుర్గా శేషగిరిరావు, పూర్ణయ్యశర్మ, చావలి సాయి అమ్మవారికి లలితా సహస్రనామ దేవీ ఖడ్గమాలార్చన పూజలు నిర్వహించారు. పూజా టికెట్ల విక్రయాల ద్వారా రూ.17,170, లడ్డూ ప్రసాదాల విక్రయాలద్వారా రూ.7335 ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో ఎన్.సతీష్‌కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తులు రూ.72,116 విరాళాలు అందించారని ఆయన చెప్పారు. కోవిడ్ నిబంధనలు అనుసరించి, అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతించామని, అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేశామని ఈవో సతీష్‌కుమార్ తెలిపారు.



జగన్ హామీల ప్రతులను దహనం చేస్తున్న చింతమనేని



ఏలూరులో భోగిమంటలో జీవో ప్రతుల దహనం



కె.కోట మండలంలో హామీ పత్రాల దహనం



పోలవరంలో జీవో ప్రతులు దహనం చేస్తున్న బొరగం

నిరసన మంట

జగన్ హామీ పత్రాలు దహనం చేసిన టీడీపీ శ్రేణులు

పెదవేగి, జనవరి 14: జగన్‌రెడ్డి చేసిన మోసం రాష్ట్రానికి శాపంగా మారిందని మాజీఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. భోగి పండుగను పురస్కరించుకుని దుగ్గిరాలలో ఆదివారం భోగిమంట వేసి, పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీల ప్రతులను దహనం చేశారు. అధికార దాహంతో జగన్ పాదయాత్ర సమయంలో ఉత్తుత్తి హామీలతో ప్రజల నమ్మకాన్ని సొమ్ము చేసుకున్నాడన్నారు. సంక్రాంతి నుంచి తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు విరజిమ్ముతాయని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి తిరుగులేని విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని, తెలుగువారి కష్టాలు కనుమరుగవుతాయని ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

● ఏలూరు టూటౌన్: సంక్రాంతి సంబరాల్లో భాగంగా బడేటి క్యాంపు కార్యాలయంలో భోగిపండుగను కుటుంబ సభ్యులు, కార్యకర్తలతో కలసి జరుపుకున్నారు. ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో నరకాసురుని పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలు తొలగిపోతున్నాయని అన్నారు. జగన్ హామీ ప్రతులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. వైసీపీ ప్రభుత్వ చెత్త జీవోలు భోగిమంటల్లో తగులబెట్టినట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు తెలిపారు. జగన్ వలన రాష్ట్రానికి కలిగిన కీడును తొలగించాలని దేవున్ని వేడుకున్నామన్నారు.

● పోలవరం: నల్లావారివీదిలో వైసీపీ ప్రభుత్వ జీవోల ప్రతులను టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు భోగి మంటల్లో తగులబెట్టారు. వైసీపీ ప్రభుత్వం పదివేల మంది రోజువారీ కార్మికులు, కూలీలు, 4 వేలకు పైగా రైతుల ఆత్మహత్యలకు కారణమయ్యారన్నారు. నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు దోకల నాగేశ్వరరావు, రొంగల అప్పారావు, నల్లా రాంబాబు, నంగినీడి చిన్న బుజ్జులు కలుం విజయ్, జల్లేపల్లి జితేంద్ర పాల్గొన్నారు.

● లింగపాలెం: వేములపల్లిలో నత్తా నాగేంద్రబాబు ఆధ్వర్యంలో వైసీపీ



ఉంగుటూరులో జీవో ప్రతులు దహనం చేస్తున్న గన్ని, ధర్మరాజు

హామీ పత్రాలను తగులబెట్టారు. జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని గెలిపించుకోవాలని, జాబులు రావాలంటే చంద్రబాబు రావాలన్నారు. జగన్ ఇచ్చిన హామీపత్రాలను బోగిమంటలో వేశారు. కార్యక్రమంలో పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● ఉంగుటూరు: ప్రజా వ్యతిరేక జీవోలను టీడీపీ, జనసేన శ్రేణులు భోగి మంటలలో దహనం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించి పేదల పొట్టకొట్టారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజు అన్నారు. రెడ్డి సూర్యచంద్రరావు, చింతల శ్రీనివాస్, ఇమ్మణ్ణి గంగాధర రావు, పాతూరి విజయ్ కుమార్, కడియాల రవిశంకర్, రాంధే రాజారావు, తానేటి జోగేశ్వరరావు, ఉన్నమట్ల సునీత, అక్కిన నాగమణి, నేకూరి ఆశీర్వాదం, యెగ్గిన శ్యామల, వంగా రఘు, తదితరులు పాల్గొన్నారు.

● కామవరపుకోట: తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసీపీ ప్రభుత్వ జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, కక్ష సాధింపు చర్యలు, విధ్వంసంతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు. కిలారు సత్యనారాయణ, ఘంటా సుధీర్ బాబు, వజీర్‌ఖాన్, దొడ్డాకుల గంగాధరరావు, తదితరులు పాల్గొన్నారు. ఆడమిల్లిలో సర్పంచ్ గూడపాటి కేశవరావు, తాడిచర్లలో సర్పంచ్ పసుమర్తి పార్థసారధిబాబు, రావికంపాడులో సర్పంచ్ వేముల నాగేశ్వరరావు, గుంటుపల్లిలో సర్పంచ్ గోరింక దాసు, తడికలపూడిలో తూతా లక్ష్మణరావు, మేరుగు సుందరరావు జీవో ప్రతులను దహనం చేశారు. మద్దిపోటి నాగేశ్వర రాంబాబు, కోనేరు వెంకట సుబ్బారావు, జీవో ప్రతులను దహనం చేశారు.

● జంగారెడ్డిగూడెం: రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు అన్నారు. శ్రీనివాసపురంలో సాయిల సత్యనారాయణ భోగి మంటల్లో జీవో ప్రతులు దహనం చేశారు. ప్రతిపక్షాలు గొంతు నొక్కడానికి చీకటి జోవో తెచ్చారని అన్నారు. 85శాతం హామీలు ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. రానున్న రోజుల్లో తెదేపా జనసేన ప్రభుత్వం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, చెరుకూరి శ్రీధర్, గొల్లమందల శ్రీనివాస్, ఎలికే ప్రసాద్, కొంచాడ ప్రసాద్, పొల్నాటి సత్యనారాయణ, రాగాని రామకృష్ణ, తడికల మోహన్, తడికల దావీదు, వీరమళ్ల పోసిబాబు పాల్గొన్నారు.







కుక్కునూరు, బుట్టాయగూడెం, చింతలపూడిలో ప్రభుత్వం జారీ చేసిన నోటీసు ప్రతులు దహనం చేస్తున్న అంగన్వాడీలు

భోగి మంటల్లో ఎస్మా హెచ్చరిక నోటీసులు

అంగన్వాడీల నిరసన

కుక్కునూరు, జనవరి 14: అంగన్వాడీ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ.ప్రసాద్ అన్నారు. అంగన్‌వాడీ సమ్మె ఆదివారం నాటికి 34వ రోజుకు చేరింది. సమ్మె శిబిరం వద్ద భోగి మంటలు వేసి ఎస్మా జీవో తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అంగన్‌వాడీలను ఇప్పటికే క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలకు దూరం చేసి ఇప్పుడు సంక్రాంతి కుడా దూరం చేసి మంత్రులు మాత్రం సరదాగా డాన్సులు వేసుకుంటున్నారన్నారు. యర్రం సాయికిరణ్, కుంజ నాగలక్ష్మి, అంగన్‌వాడీలు సుజాత, పార్వతి, మంగ, ప్రభామణి, వందన, వసుంధర, స్వరూప, కావ్య సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

● కామవరపుకోట: అంగన్‌వాడీల దీక్షా శిబిరంలో సీపీఐ మండల కార్యదర్శి టీవీఎస్.రాజు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల నాయకురాలు బి.శాంతకుమారి, డి.దీప, ఎన్. సూర్యరాణి, ఎస్.జగదీశ్వరి తదితరులు ఉన్నారు.

● చింతలపూడి: అంగన్వాడీలపై చర్యలకు ప్రభుత్వం జారీ చేసిన జీవో కాపీలను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. అంగన్‌వాడీ జేఏసీ నాయకురాలు మాణిక్యం మాట్లాడుతూ 34 రోజులుగా సమ్మె చేస్తున్నా సమస్యలు పరిష్కరించకుండా షోకాజ్ నోటీసులు ఇవ్వడం అన్యాయమన్నారు. పి.సరోజిని, కె.కవిత, సీతామహాలక్ష్మి, అరుణ, అంజలి, రజియ, బషీర, తునీష బేగం, పలువురు మహిళలు సెంటర్‌లో రౌండప్‌గా మారి నినాదాలు చేశారు.

● బుట్టాయగూడెం: అంగనవాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎస్మా జీవో కాపీలను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. సంక్రాంతి తర్వాత పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో మొడియం నాగమణి, తెల్లం రామకృష్ణ, పుష్ప, రామలక్ష్మీ, కృపామణి, నూర్జహాన్ అంగనవాడీలు పాల్గొన్నారు.

● పోలవరం: అంగన్వాడీలపై అణచివేత చర్యలు దుర్మార్గమని, నోటీసులతో బెదిరింపులకు పాల్పడడం ప్రభుత్వానికి తగదని జిల్లా కార్యదర్శి పి.భారతి అన్నారు. పీఎల్ఎస్ కుమారి, పద్మ, సరస్వతి, హైమవతి, కుబ్ర, జుబేద, వెంకటరమణ, సత్యవతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

● లింగపాలెం: అంగన్వాడీలు ఎస్మా జీవో కాపీలను భోగిమంటల్లో వేసి తగులబెట్టారు. ఎస్మా అస్త్రం ప్రయోగించినా భయపడేది లేదన్నారు. బీజేఎన్ కుమారి, వి.ఈశ్వరి, మండలంలోని అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

● ఉంగుటూరు: సీఐటీయూ, అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆకలి మంటల భోగి నిర్వహించారు.







కామవరపుకోటలో అంగన్వాడీల నినాదాలు, లింగపాలెం, ఉంగుటూరులో భోగిమంటల్లో జీవో ప్రతుల దహనం

కోలుకుంటున్న తపనా చౌదరి

ఏలూరు టూటౌన్, జనవరి 14: కంటి నరంలో బ్లాక్ ఏర్పడడంతో హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామంజనేయ చౌదరి కోలుకుంటున్నారు. మరో వారం రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఆయన ఉండాలి. ఈ నెల 20 తరువాత ఏలూరుకు వచ్చి ప్రజలకు అందుబాటులో ఉంటానని గారపాటి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మేధాశక్తి పెంపొందేందుకు చెస్ పోటీలు దోహదం

ఏలూరు టూటౌన్, జనవరి 14: విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందేందుకు చెస్ పోటీలు దోహదపడతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి రవి అన్నారు. సంక్రాంతి యువజనోత్సవాల్లో భాగంగా డీవైఎఫ్ఐ ఆటల పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి రవి బహుమతులు అందజేశారు. సంక్రాంతిని పురస్కరించుకుని ఆటలపోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజు, సీఐటీయూ నాయకులు కిషోర్, కృష్ణకుమారి, కోచ్‌లు లక్ష్మణరావు, హైమావతి పాల్గొన్నారు. చెస్ టోర్నమెంట్‌లో సూర్యనారాయణ గెలిచారు. సోనాలి, షన్ముకసాయి, వివేక్, సుచిత్ర బహుమతులు గెలుపొందారు.

భూహక్కు చట్టాల ప్రతుల దహనం

ఏలూరు టూటౌన్, జనవరి 14: ప్రజావ్యతిరేక భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్ అన్నారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం భోగిమంటల్లో భూహక్కుచట్టం ప్రతులను దహనం చేశారు. ప్రపంచ బ్యాంకు విధానాలకు అనుగుణంగా ప్రజా, రైతు వ్యతిరేక భూహక్కు చట్టాన్ని తెచ్చారన్నారు. కేంద్ర విధానాలకు డూడూ బసవన్నలా జగన్ తలూపుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాన్ని రద్దు చేయ్యకపోతే ప్రజాఉద్యమాన్ని నిర్వహిస్తామన్నారు. జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్య మాట్లాడుతూ కేంద్రం ఏ చట్టం తెచ్చిన జగన్ గుడ్డిగా ఆ చట్టాన్ని అమలు చేస్తూ ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నాడన్నారు. బండి వెంకటేశ్వరరావు, హేమశంకర్, దుర్గారావు, లక్ష్మీ ఇందిరా పాల్గొన్నారు.

వీరభద్రస్వామి గ్రామోత్సవం

కామవరపుకోట, జనవరి 14: భోగి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం భద్రకాళీ సహిత వీరభద్రస్వామి నందివాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. మేళతాళాలు, బాజాభజంత్రీలతో వివిధ వార్డుల్లో ప్రదర్శన జరిపారు. వీధివీధిన స్వామివారికి భక్తులు హారతులు ఇచ్చి మొక్కుబడులు చెల్లించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.



లోపూడిలో కోడిపందేలు నిర్వహిస్తున్న దృశ్యం



పందిరిపల్లిగూడెంలో తరలివచ్చిన పందెం రాయుళ్లు.. ఇన్‌సెట్ రాచపట్నంలో కో'ఢీ'



చిన్నంపేటలో కోడిపందేలు నిర్వహిస్తున్న దృశ్యం



రావిచర్లలో కోడిపందేలను తిలకించేందుకు బారీగా వచ్చిన జనం

కోడే గెలిచింది..

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు అన్న పోలీసుల హెచ్చరికలు బేఖాతరయ్యాయి. పందెం రాయుళ్లు బరి తెగించారు. పండుగ తొలిరోజు భోగినాడు యథేచ్ఛగా కోడి పందేలు జరిగాయి. లక్షలాది రూపాయలు చేతులు మారాయి. కోడి పందేలతో పాటు ఇతర జూద క్రీడలు జరిగాయి. మరి పోలీసులేమయ్యారో!

» పోలీసుల హెచ్చరికలు బేఖాతర్ » యథేచ్ఛగా కోడి పందేలు » చేతులు మారిన లక్షలాది రూపాయలు

నూజివీడు, జనవరి 14: నూజివీడు నియోజకవర్గ పరిధిలో సంప్రదాయం ముసుగులో కోడిపందేలు జోరుగా సాగాయి. నూజివీడు మున్సిపల్ పరిధిలోని అన్నిచోట్ల నూజివీడు మండలంలోని రావిచర్ల, పోతురెడ్డిపల్లి, తుక్కులూరు గ్రామాల్లో కోడి పందేలను భారీగా నిర్వహించారు. ఒక్కో పందెం లక్ష నుంచి రూ.3 లక్షల వరకు నిర్వహించారు. కొత్త హంగులను జోడించారు. స్టేడియం తరహాలో బరులను ఏర్పాటుచేసి సీటింగ్‌ను ఇవ్వడంతో పాటు ప్రత్యేక పాస్‌ల నడుమ కోడిపందేలు సాగాయి. పందెంరాయుళ్ళను ఆకట్టుకునేందుకు నూజివీడు పట్టణంలో ఎన్‌ఫీల్డ్ బైక్‌ను ప్రత్యేక బహుమతిగా ఏర్పాటు చేయటం విశేషం. కోడిపందేలకు మేము సైతం అంటూ మహిళలు తరలివచ్చారు. పక్కరాష్ట్రం తెలంగాణాలోని భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మంజిల్లాతో పాటు హైదరాబాద్ నుంచి స్నేహితులు, ఆయా ప్రాంతాల్లో స్థిరపడిన స్థానికులు పల్లెలకు తరలివచ్చి కోడిపందేలు వీక్షించడంతో బరులు కిటకిటలాడాయి. పండుగ తొలిరోజే దాదాపు ఈ ఐదుబిరుల వద్ద కోట్లాది రూపాయల పందేలు సాగాయని అంచనా. పలువురు ప్రజాప్రతినిధులు పందేలను వీక్షించారు.

ముసునూరు: మండ లంలో ఆదివారం కోడిపందేలు జోరుగా సాగాయి. లోపూడి, గోపవరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన భారీ బరుల్లో ఒక్కొక్క పందెం రూ. లక్ష నుంచి రెండు లక్షల వరకు జరిగింది. ముసునూరు, గుడిపాడు, కాట్రేనిపాడు, గోగులం పాడు, చెక్కపల్లి తదితర గ్రామాల్లో ఒక్కొక్క పందెం రూ. 5 వేలు నుంచి రూ. 30 వేలు వరకు జరిగింది. కొన్ని బరుల్లో పేకాట జోరుగా సాగింది. మరో రెండు రోజులు భారీస్థాయిలో పందేలు జరిగేలా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

చాట్రాయి: జనార్ధనవరం, చిన్నంపేట గ్రామాల్లో కోడి పందేలు జరిగాయి. చుట్టు పక్కల మండలాల్లో పందేలు జరగటంతో పందెంరాయుళ్ళ గతం కంటే తక్కువ మంది హాజరయ్యారు. కోసు ఆటలు జరిగాయి. బిర్యానీ మొదలైన దుకాణాలు ఏర్పాటు చేశారు.

ఆగిరిపల్లి: తోటపల్లి, చిన్నాగిరిపల్లి, వడ్లమాను, చొప్పరమెట్ల, వట్టిగుడిపాడు, శోభనాపురం తదితర గ్రామాల్లో కోడి పందేలు జరిగాయి. లక్షలాది రూపాయలు చేతులు మారాయి.

కైకలూరు: కోడిపందేల్లో గతంలో కంటే జోష్ తగ్గింది. గడిచిన సంవత్సరాల్లో మొదటిరోజు భారీస్థాయిలో కోడిపందేలను వేసేవాళ్ళు అయితే ఈ ఏడాది తక్కువగానే బరులు వెలిశాయి. కైకలూరు మండలం ఆటపాక, వదర్లపాడు, కైకలూరు, పందిరిపల్లిగూడెం, శృంగవరప్పాడు, కొట్బాడ, వరహాపట్నం, రాచపట్నం గ్రామాల్లో కోడిపందేలు, పేకాట, గుండాట నిర్వహించారు. సుమారు 25 నుంచి 30 లక్షల మేరకు చేతులు మారినట్లు సమాచారం. ప్రతి శిబిరం వద్ద బిర్యానీ పాయింట్లు, మాంసం విక్రయాలు జరిగాయి.

ముదినేపల్లి: ముదినేపల్లి, బొమ్మినంపాడు, అల్లూరు, పేరూరు తదితర గ్రామాల్లో అధికార పార్టీ నాయకుల పర్యవేక్షణలోనే కోడిపందేలు జోరుగా సాగాయి. తొలిరోజు సుమారు కోటి రూపాయలకు పైగా చేతులు మారగా, పేకాట, గుండాటల్లో రూ.4 నుంచి 5 లక్షల వరకు పందేలు జరిగినట్లు అంచనా. బరుల వద్ద సుమారు రూ.1 లక్ష మేరకు మద్యం అమ్మకాలు జరిగాయి.

కలిదిండి: కలిదిండి, తాడినాడ, సానారుద్రవరం, కొండంగి, పెదలంక గ్రామాల్లో ఆదివారం జోరుగా కోడిపందేలు నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పందెం రాయుళ్ల ఖరీదైన కార్లలో తరలివచ్చారు. పుంజులకు కత్తి కట్టి బరిలోకి వదిలారు. రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పందెం కాశారు. బరుల చుట్టూ కోత ముక్క, గుండాటలు ఏర్పాటు చేశారు. బరి వద్ద బౌన్సర్లను ఏర్పాటు చేశారు. కలిదిండి పట్టణానికి కూత వేటు దూరంలోనే కోడిపందేలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కలిదిండి, తాడినాడలో పెద్ద బరులు ఏర్పాటయ్యాయి.

మండవల్లి: మండలంలో కోడిపందేలు జోరుగా సాగాయి. కోడిపందేలు నిర్వహణకు భారీ ఎత్తున షామియానా కూడా ఏర్పాటు చేశారు. పెరికేగూడెం, కానుకొల్లు, ఇంగిలిపాకలంక, పులపర్రు, చింతపాడు గ్రామాల్లో బరులు వెలిశాయి. పోలీసులు అడ్డుకున్న దాఖలు కానరాలేదు.

ముదినేపల్లి రూరల్: వడాలి పొలిమేరలో కోడి పందేలు యథేచ్ఛగా సాగాయి. మరోపక్క కోతముక్క, గుండాట, కాయ్‌రాజాకాయ్ తదితర జూద క్రీడలు నిర్వహించారు. దేవపూడి, వడాలి పరిధిలో ఒక్కో బరికి రెండు లక్షల చొప్పున పోలీసులతో ఒప్పందం జరిగినట్లు సమాచారం. దేవపూడి బరిలో ఏర్పాటు చేసిన బరిలో కొత్తపల్లి గ్రామానికి చెందిన నలుగురు యువకులు కోసు నిర్వాహకులకు ఘర్షణ జరిగింది. ఘర్షణలో ఇరువురుకి గాయాలయ్యాయి. పోలీసులు ఆలస్యంగా రంగప్రవేశం చేయడంతో అప్పటికే గొడవ సద్దుమణగడంతో హెచ్చరికలతో పోలీసులు వెనుదిరిగారు.

భోగభాగ్యాల భోగి..

ఘనంగా వేడుకలు



చాట్రాయి, జనవరి 14: మండలంలో భోగి పండుగను ప్రజలు సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఇంటి ముందు రంగవల్లులు తీర్చి దిద్ది గొబ్బెమ్మలు పెట్టారు. భోగి మంటలు వేసి చుట్టూ తిరుగుతూ మహిళలు పాటలు పాడారు. చాట్రాయి రామాలయంలో గోదాదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి.

కైకలూరు: మండలంలో భోగిపండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వేకువజామునే వీధుల్లో భోగిమంటలు వేశారు. యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నపిల్లలకు తల్లిదండ్రులు భోగిపండుగ విశిష్టతను తెలిపారు. ఎమ్మెల్యే డీఎన్నార్ తన ఇంటి వద్ద భోగిమంటలు వేశారు.

ముదినేపల్లి: మండలంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం తెల్లవారుజామునే భోగి మంటలు వేశారు. మహిళలు రంగవల్లులు తీర్చిదిద్దారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

ముగ్గుల పోటీలు

ముదినేపల్లి, జనవరి 14 : దాకరం గ్రామంలో సర్పంచ్ జాస్తి రాజా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొన్న 50 మందికి సర్పంచ్ బహుమతులు అందజేశారు. ఉప సర్పంచ్ చిల్లిముంత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలసిన తెలుగు తమ్ముళ్లు



ముదినేపల్లి, జనవరి 14 : టీడీపీ అధినేత చంద్రబాబును మంగళగిరి పార్టీ కార్యాలయంలో ముదినేపల్లి మాజీ ఎంపీపీ నరసింహా రావు, ఆయన సోదరుడు సత్యనారాయణ కలిశారు. మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావుతో కలసి వారు చంద్రబాబును కలసి నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులను తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని చంద్రబాబు అన్నారని నరసింహారావు తెలిపారు.

భూ హక్కుల చట్టం ప్రతుల దహనం

నూజివీడు టౌన్, జనవరి 14: రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్ 2022ను తీసుకువచ్చి రైతుల హక్కులకు హాని కలిగించేలా వ్యవహరిస్తోందని రాష్ట్ర రైతు సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ నరసింహ అన్నారు. భూ హక్కుల చట్టాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ నూజివీడు మండలం గొల్లపల్లిలో భూ హక్కుల చట్టం ప్రతులను భోగిమంటల్లో దహనం చేశారు.

ఆలయాన్ని శుభ్రం చేసిన బీజేపీ నాయకులు



ఆగిరిపల్లి, జనవరి 14: ప్రధాని మోదీ స్వచ్ఛతా అభియాన్ పిలుపుమేరకు నూజివీడు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ జీఆర్‌కే రంగారావు, కొవ్వలి బాబురావు కలసి ఆగిరిపల్లిలోని శ్రీశోభనాచల వ్యాఘ్రలక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఏఎంసీ మాజీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు మృతి



నూజివీడు టౌన్, జనవరి 14: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు (93) ఆదివారం మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నూజివీడు పంచాయతీ ప్రెసిడెంట్‌గా, అనంతరం మున్సిపాల్టీగా ఏర్పడిన తరువాత వైస్ చైర్మన్‌గా, మార్కెట్‌యార్డు చైర్మన్‌గా పనిచేసిన ఆయన తుది వరకు ప్రజాసంక్షేమం కోసం పోరాడారు. ఆయన మృతికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిమి సాగర్‌కుమార్ తదితరులు నివాళులర్పించారు.

పెయ్యేరు మాజీ సర్పంచ్ మోహనరావు మృతి



ముదినేపల్లి, జనవరి 14 : పెయ్యేరు పంచాయతీ మాజీ సర్పంచ్, సీనియర్ న్యాయవాది బొడ్డు మోహనరావు (58) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. పెయ్యేరు సర్పంచ్‌గా తన హయాంలో గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారు. గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.

టీడీపీ బ్యానర్ల ధ్వంసంపై ఫిర్యాదు

నూజివీడు టౌన్, జనవరి 14: నూజివీడు మండలం రామన్నగూడెంలో తెలుగుయువత మండల మాజీ అధ్యక్షుడు పామర్తి నాగేంద్రం ఏర్పాటు చేసిన బ్యానర్లను గుర్తు తెలియని వ్యక్తులు చించివేయటంపై నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఆయన ఫిర్యాదు చేశారు. గ్రామంలో సంక్రాంతి సందర్భంగా టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, ఇన్‌చార్జ్ ముద్దరబోయిన, ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు తదితర నాయకులతో కలిపి శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన మూడు బ్యానర్లను శనివారం రాత్రి ఆగంతుకులు చించివేయటంతో తగు చర్యలు తీసుకోవాలని నూజివీడు రూరల్ పోలీసులకు నాగేంద్రం ఫిర్యాదు చేశారు.

దొంగకు దేహశుద్ధి

మండవల్లి, జనవరి 14: మండలంలోని శోభనాద్రిపురం అగ్రహారంలో దొంగతనానికి పాల్పడిన ఓ యువకుడికి దేహశుద్ధి చేశారు. అయ్యవారి రుద్రవరం గ్రామానికి చెందిన యువకుడు మద్యం మత్తులో భైరవపట్నం శివారు అగ్రహారం జాతీయ రహదారి పక్కనే బడ్డీ కొట్టులో దొంగతనానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు అతడిని కట్టేసి దేహశుద్ధి చేశారు.







నూజివీడు... మట్టగుంట.. కైకలూరులో భోగిమంటల్లో జీవో కాపీల దహనం చేస్తున్న టీడీపీ నాయకులు

చీకటి జీవోల నుంచి విముక్తి కలగాలి

నూజివీడు టౌన్, జనవరి 14: చీకటి జీవోల నుంచి ప్రజలకు విముక్తి కలగాలని కోరుతూ టీడీపీ నాయకులు జీవోలను భోగిమంటల్లో వేసి దహనం చేశారు. పార్టీ నూజివీడు నియోజకవర్గ నాయకుడు నూతక్కి వేణుగోపాలరావు, మండల అధ్యక్షుడు ముసునూరు రాజా మాట్లాడుతూ ప్రజా సమస్యలపై గొంతువిప్పే ప్రతిపక్ష నాయకులను జీవోనెంబర్ -1 ద్వారా పోలీసులతో అణచివేసే ప్రయత్నం చేసిన ఈ ప్రభుత్వానికి మనుగడ సాగించే అర్హత లేదన్నారు. అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించటం దారుణమని హామీలను అమలు చేయటంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం 85 శాతం విఫలమైందన్నారు. పార్టీ నూజివీడు పట్టణ మాజీ అధ్యక్షులు గోపిశెట్టి కుమార్, కౌన్సిలర్లు కొమ్మన విజయ, యార్లగడ్డ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ గొల్లుదుర్గాదేవి, వర్లకృష్ణ, కందిపల్లి చెన్నారావు, బీసీ సెల్ కార్యదర్శి తలపంటి రాజశేఖర్, షేక్ సుబాని, పాదం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముసునూరు: రాష్ట్రంలో వైసీపీ చీకటి పాలన అంతమై, భవిష్యత్‌లో చంద్రబాబు పాలనతో వెలుగులు రావాలని తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గద్దె రఘుబాబు అన్నారు. అధిష్ఠానం పిలుపు మేరకు 'కీడు తొలగాలి-ఏపీ వెలగాలి' కార్యక్రమంలో భాగంగా గుడిపాడులో గద్దె రఘుబాబు ఆధ్వర్యంలో సీఎం జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్ళ పాలనలో టీడీపీ శ్రేణులను అణచివేసేందుకు, టీడీపీ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను నిలిపివేసేందుకు తీసుకువచ్చిన చీకటి జీవోల కాపీలను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. నాయకులు మండలపు ధర్మరాజు, కొల్లి కృష్ణయ్య, మండలపు రాధాకృష్ణ, చింటు, ఫణి తదితరులు పాల్గొన్నారు.

కైకలూరు: కైకలూరు టీడీపీ కార్యాలయం వద్ద భోగిమంటలు వేసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని పథకాల ప్రతులను దహనం చేశారు. జగన్ స్వార్థ ప్రయోజనాల కోసం తెచ్చిన జీవోల కాపీలను భోగిమంటల్లో వేశారు. కీడు తొలగి ఏపీలో వెలుగులు విరజిమ్మాలని నినాదాలు చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు పెన్మెత్స త్రినాధరాజు, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు పూల రామచంద్రరావు, జనసేన నాయకుడు కొల్లి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కలిదిండి: మట్టగుంటలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అంగ్రాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్రానికి పట్టిన వైసీపీ కీడు తొలగాలని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దారుణమైన రోడ్లు, గంజాయి మాఫియా, పడకేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులు, కరెంటు ఛార్జీల బాదుడు, నిత్యావసరాల ధరల ప్లకార్డులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. టీడీపీ నాయకులు బళ్ల రాజు, తిరుమలశెట్టి పరశురాముడు, కొండలరావు, చిన్ని కృష్ణ, మోకా పెద్దిరాజు, నరసింహస్వామి, వెంకట రత్నం పాల్గొన్నారు.





కైకలూరు.. నూజివీడు భోగిమంటల్లో ఎస్మా ప్రతులను దహనం చేస్తున్న అంగన్వాడీలు

భోగి మంటల్లో ఎస్మా కాపీల దహనం..

కైకలూరు, జనవరి 14: ఆదివారం కైకలూరులో అంగన్వాడీలు భోగిమంటలు వేసి వాటిలో ఎస్మా కాపీలను దహనం చేశారు. చిన్నారులకు భోగిపళ్ళు వేసి ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని తమ సమస్యలను త్వరగా పరిష్కరించాలని నినాదాలు చేశారు. రంగవల్లులు తీర్చిదిద్ది వాటిలో గొబ్బిళ్ళను అమర్చి వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడి నిరసనలు తెలిపారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎల్ మీనాకుమారి, విజిత, రమణ, రోజా, ఝాన్సీ, ఉషా తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు టౌన్: నిరవధిక సమ్మెకు దిగిన అంగన్‌వాడీలు ఆదివారం నూజివీడు సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద భోగి మంటల్లో షోకాజ్ నోటీసులను దహనం చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు సమ్మెబాట వీడమని నినాదాలు చేశారు. సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఆర్ హనుమాన్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఆదిలక్ష్మి, జ్యోతి, ఝాన్సీ, కృష్ణకుమారి, విజయ, అరుణ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయి: చాట్రాయి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం అంగన్వాడీలు ఎస్మా ప్రతులను దహనం చేసి తమ డిమాండ్లు నెరవేర్చాలని నినాదాలు చేశారు. యూనియన్ నాయకురాలు విజయ పాల్గొన్నారు.

ముసునూరు: ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దారుణమని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ కార్యదర్శి పి.రాజకుమారి అన్నారు. ముసునూరులో అంగన్వాడీలు ఆదివారం భోగి మంట వేసి నిరసన తెలిపారు.

కలిదిండి: కలిదిండిలో అంగన్‌వాడీలు ఎస్మా జీవో ప్రతులను భోగి మంటల్లో దహనం చేసి నిరసన తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు పోరాటం ఆగదన్నారు. అంగన్‌వాడీ నేతలు ఆబిదా బేగం, విజయలక్ష్మి, పుష్ప, శాంతి కుమారి, లావణ్య, మావుళ్లమ్మ పాల్గొన్నారు.

ముదినేపల్లి: ఐసీడీఎస్ అధికారులు జారీ చేసిన నోటీసుల ప్రతులను ఆదివారం భోగి మంటల్లో వేసి ముదినేపల్లి మండలంలోని అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. పలు గ్రామాల్లో ఉదయాన్నే ఇళ్ల వద్ద వేసిన భోగి మంటల్లో కూడా ప్రతులను దహనం చేశారు. యూనియన్ నేతలు సొంగా మణి, అరుణ కుమారి, బండి పద్మ తదితరులు పాల్గొన్నారు.

భోగి పళ్ళు పోసి అంగన్వాడీల నిరసన

మండవల్లి: తమ డిమాండ్ల పరిష్కరించాలంటూ మండవల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టిన అంగన్వాడీలు ఆదివారం భోగి సందర్భంగా చిన్నారులకు భోగిపళ్ళు పోసి నిరసన తెలిపారు.



కైకలూరు, ఆగిరిపల్లిలో గోదా రంగనాథుల కల్యాణం



వైభవంగా గోదా రంగనాథుల కల్యాణం

కైకలూరు, జనవరి 14: ధనుర్మాసం సందర్భంగా కైకలూరు మీసాల వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గోదా రంగనాథుని కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆదివారం శ్రీశ్యామలాంబ అమ్మవారి కళావేదిక వద్ద ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో కల్యాణాన్ని అర్చకులు కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డీఎన్నార్, భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ బొప్పన శివకుమార్, ఈవో శేఖర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రసాదాన్ని అందజేశారు.

ముసునూరు: ముసునూరు వేంకటాచల స్వామి ఆలయంలో గోదా కల్యాణాన్ని ఆదివారం తొమ్మిది మంది దంపతులు భక్తి శ్రద్ధలతో జరిపారు. ఆలయ చైర్మన్ దేవినేని వరప్రసాదరావు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గోదా కల్యాణంతో ధనుర్మాస పూజలు ముగిశాయి.

ఆగిరిపల్లి: నెక్కలం గొల్లగూడెం అడ్డరోడ్డులోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాకల్యాణం వైభవంగా నిర్వహించారు. సుమారు 90 జంటలు కల్యాణం జరిపించారు. అనంతరం ప్రసాద వితరణ, భక్తులకు భోజన ఏర్పాట్లు చేసినట్లు ఆలయకమిటీ తెలిపారు.

ముదినేపల్లి: ముదినేపల్లిలోని పెద్ద రామాలయంలో ధనుర్మాసం సందర్భంగా ఆదివారం రంగనాథుడు, గోదాదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు బృందావనం శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో పలువురు దంపతులు కల్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పొట్లూరి గాంధీ, అడుసుమిల్లి రాజేంద్ర ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం నాయకులు వత్తుమిల్లి ప్రసాద్ పర్యవేక్షణలో కల్యాణం ఘనంగా నిర్వహించారు.



విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

ఓటమి భయంతోనే దుష్ప్రచారం

నూజివీడు, జనవరి 14: నూజివీడు ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావును ఓటమి భయం వెంటాడుతోందని అందుకే బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీపై దుష్ప్రచారం చేస్తున్నారని, నూజివీడు నియోజకవర్గ టీడీపీ నాయకుడు నూతక్కి వేణుగోపాలరావు, పలువురు టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. టీడీపీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఓటీపీల విషయమై ఎమ్మెల్యే ప్రతాప్ నూజివీడు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయమై మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంతో వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఏదో విధంగా ఆ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూస్తోందని ఇందులో భాగంగానే నూజివీడు ఎమ్మెల్యే ప్రతాప్ ఓటీపీలు చెప్తే డబ్బులు పోతున్నాయంటూ అసత్యప్రచారానికి దిగుతున్నారన్నారు. దీన్ని ఎమ్మెల్యే ప్రతాప్ నిరూపించగలరా అని ప్రశ్నించారు. రాష్ట్రప్రభుత్వం వలంటీర్ల ద్వారా గడప గడపకు అంటూ ప్రభుత్వ పథకాలను ఏ విధంగా ప్రచారం చేసుకుంటోందో అలాగే టీడీపీ తాను అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తోందన్నారు. నూజివీడు మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, పార్టీ నూజివీడు మండల అధ్యక్షుడు ముసునూరు రాజా, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు వెంకటరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ సత్య నారాయణ, తుక్కులూరు గ్రామ అధ్యక్షుడు సురేష్, పట్టణ కార్యదర్శి నాగరాజు, కౌన్సిలర్ దాసరి స్వామి, పర్వతనేని సాయి, నూతక్కి హరిబాబు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.